క్లుప్తంగా

అనాథలను ఆదుకోవాలి



మహబూబాబాద్: అనాథలకు ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలసదనంలోని 25మంది బాలికలకు జిల్లా కేంద్రానికి చెందిన రాహుల్‌నాయుడు దుస్తులు పంపిణీ చేశాడు. ఈసందర్భంగా నాగవాణి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌బీ కోఆర్డినేటర్ లక్ష్మి, బాలల సంరక్షణ అధికారి వీరన్న, వినయ్, ఉమేష్, నబీర్, వినోద్, సంజయ్, అభి పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా వెంకన్న



కేసముద్రం: కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని భుక్యారాం తండా జీపీకి చెందిన భుక్యా వెంకన్నను నియమించినట్లు, పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవికుమార్ తెలిపారు. ఈమేరకు శనివారం భుక్యా వెంకన్నకు వారు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా భుక్యా వెంకన్న మాట్లాడుతూ.. తన నియామకానికి కృషి చేసిన మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, బండారు వెంకన్న, గంట సంజీవరెడ్డి, బండారు దయాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపాడు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన దనాకుల కీర్తి కిషాని రాష్ట్రస్థాయి కళోత్సవ్ పాటల పోటీలకు ఎంపికైంది. ఇటీవల మహబూబాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి కళా ఉత్సవంలో పాటల పోటీల విభాగంలో పాల్గొని ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. కీర్తి కిషాని సెయింట్ ఆగ్నేస్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతోంది. కీర్తి తండ్రి రామారావు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కళాకారుడిగా గుర్తింపు పొందాడు. పాఠశాల కరస్పాండెంట్ ఆంటోని పసాల, ప్రిన్సిపాల్ హెలెన్‌రాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

గుడ్లగూబ అప్పగింత



మహబూబాబాద్ రూరల్: తప్పిపోయి వచ్చిన గుడ్లగూబను తమకు అప్పగించారని అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి సాంబు, బీట్ ఆఫీసర్ లక్ష్మణ్ శనివారం తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు రాంచందర్, ఉదయ్ కుమార్ తమకు దొరికిన గుడ్లగూబను అటవీ శాఖ కార్యాలయంలో అప్పగించారన్నారు. దానిని జమాండ్లపల్లి శివారులో గల అటవీ శాఖ అర్బన్ పార్కులో వదిలిపెట్టామని వివరించారు.

కేంద్ర బలగాల కవాతు

దంతాలపల్లి: మండలం దాట్ల, బీరిశెట్టిగూడం గ్రామాలలో శనివారం ఎస్సై రమేష్‌బాబు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



వేమునూరు గ్రామంలో శంకర్‌నాయక్‌కు స్వాగతం పలుకుతున్న సర్పంచ్



దర్గాతండాలో ప్రచారంలో మాట్లాడుతున్న శంకర్‌నాయక్

● ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్: రైతు, ప్రజాసంక్షేమం, అభివృద్ధి కేవలం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ మండలంలోని దర్గా తండా, సీత్లా తండా, వేమునూరు, చిన్నకిష్టాపురం, ఇందిరానగర్, ఉత్తర తండా గ్రామాల పరిధిలో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కేసీఆర్ భీమాతో ప్రజలందరికి ధీమా లభిస్తుందన్నారు. ప్రజల బాగోగులు చూడడం బీఆర్‌ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కావాలో.. లేక గడి రాజకీయాలు చేసే నాయకుడు కావాలో ప్రజలే నిర్ణయించాలని కోరారు. అన్నం పెట్టే రైతన్నల గురించి సీఎం కేసీఆర్ ఆలోచన చేశారన్నారు. సంక్షేమ పథకాల వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకులుక కనిపించకుంటే కంటి వెలుగులో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే మన కళ్లను మనమే పొడుచుకున్నట్లు అవుతుందన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి కూడా తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సేవ చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లూనావత్ ప్రియాంక, పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు లూనావత్ అశోక్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కేఎస్‌ఎన్ రెడ్డి, సుధాగాని మురళీ, భూక్య సురేందర్, సర్పంచులు అజ్మీరా మౌనిక, మేడి శారదవెంకన్న, భూక్య మల్సూర్, అంగోత్ కాంతికిషన్, మండల కోఆప్షన్ సభ్యుడు షరీఫ్, నాయకులు గీసగాని శ్రీను, లావుడ్యా సీతారాం, బానోత్ చాంప్లా, బానోత్ పంతులు, నలమాస శ్రీనివాస్, అజ్మీర కిషన్, సుధాగాని నరేష్, నర్సింగ వెంకన్న, మందుల రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడులను అరికట్టాలి



మాట్లాడుతున్న రామ్మూర్తి

నెహ్రూసెంటర్: రాజ్యాంగంలోని హక్కులను అమలు చేయాలని, దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పత్తిపాకలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో అట్టడుగు వర్గాలైన దళిత, గిరిజన, మహిళలు, మైనార్టీ, వెనుకబడిన తరగతులకు రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు ధరిచేరడం లేదన్నారు. దళితుల అభివృద్ధి కోసం రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ డిసెంబర్ 4వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ రాజ్యాంగ హక్కులపై దాడులు తీవ్రం చేస్తుందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పనుల ద్వారా ఏడాదికి రెండు వందల రోజుల పనిదినాలను కల్పించి రోజుకు రూ.600 కూలీ చెల్లించాలని కోరారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు, డబుల్‌బెడ్రూంలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో మందుల మహేందర్, చేపూరి గణేష్, తూల బాబురావు, వెంకన్న, శ్రీను, నర్సింహారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో నాయకుల చేరిక



మబూబాబాద్ రూరల్: భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

మహబూబాబాద్ రూరల్: డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి, జెన్నారెడ్డి మురళీధర్ రెడ్డి, కంకర అయ్యప్పరెడ్డి ఆధ్వర్యంలో శనివారం అనంతారం 5వ వార్డు కౌన్సిలర్ కోడి నాగలక్ష్మిశ్రీనివాస్ సమక్షంలో జిల్లా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ ఆరెల్లి సత్యనారాయణ, ఊడుగుల రామనాథం, శ్రీను, జనార్దన్, ఉప్పలయ్య, రమేశ్, లక్ష్మినారాయణ, ఎల్లయ్య, రాములు, నాగరాజు, శ్రీనివాస్, వీరన్న, చెంగళ్ల రవితోపాటు 25 కుటుంబాల ప్రజలు ఉన్నారు.

బయ్యారం: మండలంలోని కొత్తపేట, కస్తూరినగర్ గ్రామపంచాయతీలకు చెందిన పలువురు వివిధ పార్టీలలో నుంచి శనివారం కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు ముసలయ్య పాల్గొన్నారు.

మరిపెడ: డోర్నకల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపీటీసీ గంధసిరి అండమ్మకృష్ణమూర్తి, రాములు, బొక్కం, జనార్ధన్, యాదగిరి, సోమన్న, వెంకన్న, రవి, శ్రీనివాస్, వీరభద్రం, బిక్షపతి, లక్ష్మయ్య, నారాయణ తదితరులు పార్టీలో చేరారు.

కురవి: సీరోలు, కురవి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం భారీ సంఖ్యలో డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ సమక్షంలో పార్టీలో చేరారు.

పెద్దవంగర: మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు శనివారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

దంతాలపల్లి: మండలంలోని పద్దముప్పారం గ్రామానికి చెందిన 120 మంది గీతకార్మికుల కుటుంబాలు కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి నర్సింహరెడ్డి, నవీన్‌రెడ్డి, గంట నరోత్తమరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



నెల్లికుదురు: బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

నెల్లికుదురు: మండలంలోని జామతండా శివారు నిమ్మతండాకు చెందిన గుగులోతు నరేష్ ఇటీవలే విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. మృతుడి తండ్రి కూడా ఇదే సంవత్సరంలో మృతి చెందడంతో ఆ కుటుంబంలో పెద్ద దిక్కులను కోల్పోయి చెప్పలేని దిక్కుతోచని స్థితిలో ఉంది. విషయం తెలుసుకున్న స్నేహితులు అందరు కలసి రూ.లక్ష జమ చేసి శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మరిపెడ రూరల్: మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన బాల్యమిత్రుడు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 1982–83 బ్యాచ్ పదో తరగతి చదువుకున్న తోటి విద్యార్థులు మృతుడికి కుటుంబానికి రూ.18వేల ఆర్థిక సాయాన్ని మిత్రుడు సోమారపు వీరస్వామి ద్వారా శనివారం అందజేశారు. కార్యక్రమంలో బాల్యమిత్రులు రాములు, రాంప్రసాద్, డీఎస్ జగన్, రాంలాల్, పంతుల్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, రవీందర్, వీరస్వామి, సత్తెమ్మ, నర్సయ్య, రమేష్‌బాబు, రవి, వెంకన్న ఉన్నారు.

'ఎమ్మెల్యే అభ్యర్థులను నిలదీయండి'

గార్ల: విద్యారంగ సమస్యలను విస్మరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాలక పార్టీల అభ్యర్థులను యువకులు నిలదీయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. శనివారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ఆయా పార్టీల మేనిఫెస్టోలో పొందుపరచాలన్నారు. రాష్ట్రంలో అనేక పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని, కొత్త భవనాలు నిర్మించడంలో అలసత్వం వహిస్తున్న ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. సమావేశంలో అనిల్, భావ్‌సింగ్, అశోక్, సతీష్, సాయికిరణ్, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన పార్టీలు



మాట్లాడుతున్న కొత్తపల్లి రవి

నెహ్రూసెంటర్: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన బీఆర్‌ఎస్, బీజేపీ పాలకులను ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. జిల్లా కేంద్రంలో పార్టీ ముఖ్యనాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ.. నియంతృత్వ, అవినీతి బీఆర్‌ఎస్, బీజేపీ మతోన్మాద పార్టీలకు ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి కె.భాస్కర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య, ఆవుల కట్టయ్య, కందాల రంగయ్య, బొమ్మగాని ఎల్లయ్య, పెరుమల్ల జానకీరాములు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో శనివారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనార్టీ డే, జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ పోటీలకు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ సింగు రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాటల పోటీల్లో ప్రతిభ

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు సృజనోత్సవాల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థులను ఆయన అభినందించి, మాట్లాడారు. పాఠశాలకు చెందిన మాలోతు తరుణ్‌కుమార్, బీ.శివానంద్ ఈ నెల 10న వరంగల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సృజనోత్సవ పోటీల్లో పాటల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 15న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని వెల్లడించారు. అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్‌రెడ్డి, జగదీశ్వర్, వెంకటేశ్వర్లు, వీరాచారి, మేడి రమేష్, బొనగాల రమేష్, బాలరాజు, చేరాలు ఉన్నారు.

విస్తృతంగా తనిఖీలు

డోర్నకల్: డోర్నకల్, ముల్కలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. రెండు చెక్‌పోస్టుల వద్ద ఎలాంటి రశీదులు లేకుండా నగదు పట్టుబడుతుండడంతో సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అంబులెన్సులు, ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన వాహనాలను వదలకుండా తనిఖీలు చేస్తున్నారు. రాష్ట్రస్థాయి సృజనోత్సవాలకు సిద్దార్థ విద్యార్థులు

నాయకుల హోరాహోరీ ప్రచారం

సాక్షి నెట్‌వర్క్: వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం నర్సింహులపేట మండలంలోని పడమటిగూడెం, నర్సింహులపేట,కొమ్ముల వంచ, జయపురం, బొజ్జన్నపేట, కౌసల్య దేవిపల్లి, ముంగిమడుగు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య సంగీత మొదట జెడ్పీటీసీగా పోటీ చేసినప్పుడు రూ.40లక్షలు సొంతంగా ఖర్చు పెట్టి గెలిపించానని అన్నారు. బీఆర్‌ఎస్‌కు ద్రోహం చేసినందుకు ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. రెడ్యానాయక్‌తోనే డోర్నకల్ నియోజక వర్గం అభివృద్ధి సాధ్యమని మరిపెడ రూరల్ బాల్నిధర్మారం సర్పంచ్ దార ఆనంద్ అన్నారు. రెడ్యానాయక్‌ను గెలిపించాలని మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. డీఎస్ రెడ్యానాయక్‌ను గెలిపించాలని కోరుతూ.. చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన కనిపస్తుందని డోర్నకల్ మండల అధ్యక్షుడు సున్నా రమణ తెలిపారు. గార్ల సమీపంలో పాకాల ఏటిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు రూ.15 కోట్లు మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకే దక్కిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు.

కాంగ్రెస్..

ప్రజావ్యతిరేక, నిరంకుశ కేసీఆర్ పాలనకు చరమగీతం పలకాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు. గూడూరు మండలంలోని దస్రుతండా, లైన్‌తండా, సీతానగరం, కొమ్ములవంచ, రెడ్డిపల్లె, భూపతిపేట, చిన్న ఎల్లాపురం, వెంగంపేట, మట్రిమిట్ట గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు జగ్జీవన్ రామ్ నగర్ కాలనీ, లక్కనగర్ కాలనీలో భూక్య మురళీనాయక్ విజయాన్ని కాంక్షిస్తూ గ్యారంటీ పథకాలపై జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించాడు .

బీజేపీ..

మహబూబాబాద్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుస్సేన్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. నెల్లికుదురు మండలంలోని రత్తిరాం తండాతోపాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అబద్దాల కోరు రెడ్యానాయక్‌ను ఎన్నికల్లో ఓడించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య సంగీత అన్నారు. శనివారం రాత్రి నర్సింహులపేట మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం

గెలుపులో భాగస్వాములమవుతాం..

తొర్రూరు: పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి గెలుపులో భాగస్వాములవుతామని తొర్రూరు మాజీ సర్పంచులు పెదగాని సోమయ్య, కళావతి దంపతులు పేర్కొన్నారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారి నివాసంలో యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు.

బీఆర్‌ఎస్ సమన్వయ కమిటీ ఎన్నిక

కురవి: ఎన్నికల్లో పనిచేసేందుకు మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ సమన్వయ కమిటీతోపాటు బూత్ కమిటీ, వార్డు కమిటీల ఎన్నికలు శనివారం జరిగాయి. ఈసందర్భంగా ఆలయ మాజీ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. డీఎస్ రెడ్యానాయక్‌ను గెలిపించేందుకు కమిటీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ తుకారాం నాయక్, ఉప సర్పంచ్ సంగెం భరత్, నాయకులు మేక నాగిరెడ్డి, ఎర్రనాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నాయకుడికి బుజ్జగింపులు

కురవి: మండల బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి నూతక్కి సాంబశివరావును బీఆర్‌ఎస్ నాయకులు శనివారం బుజ్జగించారు. సాంబశివరావు ఇంటికి జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేష్, బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి బజ్జూరి పిచ్చిరెడ్డిలు వెళ్లారు. ఆయనతో ఏకాంతంగా చర్చలు జరిపారు. డీఎస్ రెడ్యానాయక్ విజయం కోసం పనిచేయాలని సూచించారు.

యువతతోనే మార్పు సాధ్యం

మరిపెడ రూరల్: దేశ రాజకీయాల్లో యువతతోనే పెను మార్పులు చోటు చేసుకుంటాయని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, డోర్నకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ యువ నాయకుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. డోర్నకల్ నియోజక వర్గంలోని మరిపెడ మండలం అజ్మీరతండా, వీరారం శివారు జీన్యతండా, సీరోజు మండలం అందనాలపాడు, మొదుగడ్డతండాకు చెందిన పలువురు యువకులు మరిపెడ మండలం ఎల్లంపేటలో డీఎస్ రవిచంద్రను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

రెండు తలల గొర్రెపిల్ల జననం



డోర్నకల్: సీరోలు మండలం మన్నెగూడెం గ్రామంలో వింత గొర్రెపిల్ల జన్మించింది. గ్రామానికి చెందిన వీరభద్రానికి చెందిన గొర్రె శుక్రవారం రాత్రి రెండు తలలతో ఉన్న గొర్రెపిల్లకు జన్మనిచ్చింది. వింత గొర్రెపిల్లను చూసేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో గ్రామానికి తరలివచ్చారు.

కరపత్రాల ఆవిష్కరణ

గూడూరు: నియంతపాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్, ఫాసిస్టు స్వభావంతో విద్వేశాలను రెచ్చగొడుతున్న బీజేపీ పార్టీలను ఎండగట్టాలని టీపీ జేఏసీ డివిజన్ నాయకుడు మైస శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం టీపీ జేఏసీ బీఆర్‌ఎస్, బీజేపీ పాలనలకు అంతం పలకాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

అధికార పార్టీని ఓడిస్తాం..

బయ్యారం: రానున్న ఎన్నికల్లో అధికార పార్టీని ఓడిస్తామని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముద్రగడ వంశీ అన్నారు. శనివారం బయ్యారంలో నిర్వహించిన పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాయమాటలతో గత ఎన్నికల్లో గెలిచిన ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నియోజకవర్గ ప్రజలను మోసం చేసిందన్నారు. సమావేశంలో నాయకులు కోటేశ్వరరావు, శ్రీహరి, చంద్రయ్య, బాబురావు, నర్సమ్మ, లక్ష్మయ్య, హరినాథ్‌బాబు, శ్రీను పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన నాయకులు

కురవి: హైదరాబాద్‌లో జరిగిన మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు కురవి మండలం నుంచి ప్రత్యేకంగా బస్సుల్లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు శనివారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు, దళిత రత్న దైద భద్రయ్య మాట్లాడుతూ.. ఎస్సీల వర్గీకరణ జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మిర్యాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు నుంచి..

నెల్లికుదురు: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వరూప మహాసభకు శనివారం మాదిగ, మాదిగ ఉపకులాలు తరలివెళ్లారు. ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు తూళ్ల వెంకన్న జెండా ఊపి ప్రారంభించారు.

బీజేపీలో చేరిక

దంతాలపల్లి: మండల కేంద్రంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్య సంగీత ఆధ్వర్యంలో శనివారం పలువురు నాయకులు బీజేపీలో చేరారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన సర్పంచ్

బయ్యారం: మండలంలోని ఇర్సులాపురం పంచాయతీ సర్పంచ్ వేప రామకృష్ణతో పాటు పలువురు శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

బెల్లయ్యనాయక్‌ను కలిసిన మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్‌ను మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముల్లంగి ప్రతాప్ రెడ్డి, జెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, చుక్కల ఉదయ్ చందర్, మేకల వీరన్న యాదవ్, ఎల్లండి వెంకటరెడ్డి, గుగులోత్ వెంకటి, పద్మం ప్రవీణ్, సిద్ధూ, శివ, పోతురాజు రాజు, భూక్య శ్రీను, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

290 కిలోల నల్లబెల్లం పట్టివేత

రామన్నపేట: టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 290కిలోల నల్లబెల్లం, 10కిలోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. వాటి విలువ రూ.24,200 ఉంటుందని పేర్కొన్నారు. మహబూబ్‌బాద్ జిల్లా కేసముద్రం మండలం మంచ్యా తండాకు చెందిన భూక్య చంటి బెల్లం, పటికను మద్యం తయారీకి విక్రయించాడు. మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడు మోరీల సమీపంలో నడుస్తున్న రైలులో నుంచి ఆ సామగ్రిని విసిరేసి, వాటిని మార్చడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో నిందితుడితోపాటు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రూ.64,320 నగదు సీజ్



గార్ల: గార్ల నుంచి ఓ వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండా కారులో రూ.64,320 నగదు తీసుకెళ్తూ పోలీసులకు పట్టుబడినట్లు ఎస్సై బానోత్ వెంకన్న శనివారం తెలిపారు. ఇట్టి నగదును సీజ్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు మంగీలాల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న రైతు మృతి

నెల్లికుదురు: చికిత్సపొందుతున్న ఓ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కాస్య తండాలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన మాలోతు శ్రీను (40) తనకున్న రెండెకరాల వ్యవసాయ భూమిలో అప్పులు తెచ్చి మిరప పంట సాగు చేస్తున్నట్లు చెప్పారు. పంట కలసి రాకపోడవంతో తెచ్చిన రూ.3లక్షల అప్పులు తీర్చే మార్గం కనిపించక పోవడంతో కొద్దిరోజులుగా మనస్థాపం చెంది ఈనెల 10న తన మిరప పంటలోనే గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి మిరతోటలోనే పడి ఉన్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు, చుట్టు పక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిస్థితి చేయిదాటిందని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

కేసముద్రం: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎండి.యాకుబ్(60) అనే వ్యక్తి వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎండి.యాకుబ్, తన భార్య, కుమారుడు, కోడలు, ఇద్దరు మనుమరాలు, మనుమడితో కలసి, ఈనెల 9న సాయంత్రం మానుకోటకు వెళ్లేందుకు ఆటోలో బయలుదేరగా, పెనుగొండ క్రాస్‌రోడ్డు వద్ద ఉగి ఉన్న లారీని, ప్రమాదవశాత్తు ఆటో ఢీ కొట్టాడు. ఎంజీఎంకు తరలించగా, పరిస్థితి విషమించడంతో మృతిచెందినట్లు ఎస్సై తెలిపాడు. మృతుడి కుమారుడు జానిమియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నాడు.

మద్యం స్వాధీనం.. కేసు నమోదు

దంతాలపల్లి: మండల కేంద్రంలో శనివారం మద్యం స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో బెల్టుషాపులపై దాడులు చేస్తున్న క్రమంలో ఓ ఇంట్లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారనే సమాచారంతో సోదా చేయగా రూ.11వేల విలువ గల మద్యం దొరికిందన్నారు. బెల్టుషాపు నిర్వహిస్తున్న ఈగ శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



తొర్రూరు: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సిద్ధార్థ హైస్కూల్ చైర్మన్ ముత్తినేని సోమేశ్వర్‌రావు అన్నారు. డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో శనివారం పాఠశాల కేబినేట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు. కరస్పాండెంట్ జయప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సోమేశ్వర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థి నాయకులుగా ఎన్నికైన వారు విద్యార్థులకు రోల్‌మోడల్‌గా నిలవాలని సూచించారు. సమసమాజ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర అన్నారు. అనంతరం పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.